


**శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయం**

**అడ్మిన్ ఆఫీసు , ములుగు (గ్రామం & మండలం), సిద్దిపేట్ జిల్లా –తెలంగాణ**

**తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి వాతావరణ ఆధారిత ఉద్యాన సలహాలు**

**19 -11-2026 నుండి 25-11-2026**

## గత మూడు రోజులుగా వాతావరణం

గత మూడు రోజులుగా తెలంగాణలో పొడి వాతావరణం కొనసాగుతూ, రాత్రి వేళల్లో చలి తీవ్రత కొంచెం పెరిగే అవకాశం ఉంది. గరిష్ట ఉష్ణోగ్రతలు సుమారు 29 డిగ్రీల సెల్సియస్ మరియు కనిష్ఠ ఉష్ణోగ్రతలు 17 డిగ్రీల సెల్సియస్ వరకు నమోదయ్యాయి.

## రానున్న ఐదు రోజుల వాతావరణ సూచన

తెలంగాణలో రాష్ట్రవ్యాప్తంగా ప్రధానంగా వర్షాలు మరియు మేఘావృతమైన వాతావరణం ఉండే అవకాశం ఉంది. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ఈ వాతావరణ మార్పులకు కారణం. పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఆకాశం మేఘావృతమై ఉండటంతో పాటు, అక్కడక్కడా తేలికపాటి జల్లులు కురిసే అవకాశం ఉంది.

సగటు గరిష్ట ఉష్ణోగ్రత: 26-30°C

సగటు కనిష్ఠ ఉష్ణోగ్రత: 18-22°C

మొదటి రోజు (19/11/2026 08:30 గంటల నుండి 20/11/2026 08:30 గంటల వరకు)

తెలంగాణ రాష్ట్రంలో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉంది. తెలంగాణ రాష్ట్రంలోని జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30–40 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది. అలాగే వర్షాలు కురిసే అవకాశం ఉంది.

రెండవ రోజు (20/11/2026 08:30 గంటల నుండి 21/11/2026 08:30 గంటల వరకు)

తెలంగాణ రాష్ట్రంలో చాలా చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. తెలంగాణ రాష్ట్రంలోని భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల్లో అక్కడక్కడా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. అలాగే ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 50–60 కి.మీ. వేగంతో, గరిష్ఠంగా 70 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది. తెలంగాణ రాష్ట్రంలోని ములుగు, నల్గొండ, వరంగల్, హనుమకొండ, జనగాం, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 40–50 కి.మీ. వేగంతో, గరిష్ఠంగా 60 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది. అలాగే ములుగు, నల్గొండ, వరంగల్, హనుమకొండ, జనగాం, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తెలంగాణ రాష్ట్రంలోని కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, సిద్దిపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్–మల్కాజిగిరి, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30–40 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది. అలాగే వర్షాలు కురిసే అవకాశం ఉంది.

**మూడవ రోజు (21/11/2026 08:30 గంటల నుండి 22/11/2026 08:30 గంటల వరకు)**

తెలంగాణ రాష్ట్రంలో అనేక చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. తెలంగాణ రాష్ట్రంలోని జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో అక్కడక్కడా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. అలాగే ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 50–60 కి.మీ. వేగంతో, గరిష్ఠంగా 70 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది. తెలంగాణ రాష్ట్రంలోని కరీంనగర్, పెద్దపల్లి, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 40–50 కి.మీ. వేగంతో, గరిష్ఠంగా 60 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది. అలాగే కరీంనగర్, పెద్దపల్లి, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తెలంగాణ రాష్ట్రంలోని మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాల్లో అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30–40 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది. అలాగే వర్షాలు కురిసే అవకాశం ఉంది.

**నాలుగవ రోజు (22/11/2026 08:30 గంటల నుండి 23/11/2026 08:30 గంటల వరకు)**

తెలంగాణ రాష్ట్రంలో కొన్ని చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. తెలంగాణ రాష్ట్రంలో అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30–40 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది. అలాగే వర్షాలు కురిసే అవకాశం ఉంది.

**ఐదవ రోజు (23/11/2026 08:30 గంటల నుండి 24/11/2026 08:30 గంటల వరకు)**

తెలంగాణ రాష్ట్రంలో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉంది.

**కూరగాయలు**

- అల్ప పీడనం వలన వర్షాలు పడిన జిల్లాలలో, తోటలలో నీరు నిల్వ ఉండకుండా బయటకు వెళ్లేలా చూడాలి. వేరుకుళ్లు నివారణకు కాపర్ ఆక్సీక్లోరైడ్ (3 గ్రాములు/లీటరు నీటికి) కలిపిన ద్రావణాన్ని మొక్కల మొదళ్ల వద్ద పోయాలి.
- తేమ ఎక్కువైతే మిరపలో బూజుతెగులు, కాయకుళ్లు మరియు నల్లి (ముడత) ఉధృతి పెరుగుతుంది. కాయకుళ్లు మరియు ఆకుమచ్చ నివారణకు కార్బెండజిమ్ + మాంకోజెబ్ (2 గ్రాములు/లీటరు) వాడాలి. వర్షాలు తగ్గిన తర్వాత నల్లి (Mites) నివారణకు స్పైరోమెసిఫెన్ (1 మి.లీ./లీటరు) లేదా డైకోఫాల్ (2.5 మి.లీ./లీటరు) పిచికారీ చేయాలి.
- క్యాబేజీ / కాలిఫ్లవర్: నల్లకుళ్లు తెగులు (Black Rot) నివారణకు కాపర్ఆక్సీక్లోరైడ్ (3 గ్రాములు/లీటరు) పిచికారీ చేయాలి.
- మిరప
    - వాతావరణ సూచనల దృష్ట్యా, తామర పురుగు ఉధృతిని ముందుగానే గుర్తించి నివారించడానికి ఎకరానికి 30–40 నీలిరంగు జిగురు అట్టలను ఏర్పాటు చేసుకోవాలి.
    - ముందస్తు నివారణ చర్యగా కానుగ నూనె (Pongamia Oil) 5 మి.లీ./లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.
    - లేత ఆకులు మరియు పూత భాగాలు పూర్తిగా తడిచేలా పిచికారీ చేయాలి.

**పండ్లు**

- మామిడి
    - పక్షికన్ను తెగులు గమనించినట్లయితే, కార్బెండజిమ్ మందును 1 గ్రా. లేదా కాపర్ ఆక్సీక్లోరైడ్‌ను 3 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.
    - పొటాషియం నైట్రేట్ (13-0-45) @ 10 గ్రా./లీ. లేదా మోనో పొటాషియం ఫాస్ఫేట్ (00-52-34) @ 10 గ్రా./లీ. + బోరాన్ @ 1.25 గ్రా./లీ. నీటికి కలిపి పిచికారీ చేయాలి.
    - పూత వచ్చే వరకు మామిడి తోటకు నీరు పెట్టడం ఆపివేయాలి.
- జామ
    - టీ దోమ మరియు గజ్జి తెగులు సంక్లిష్ట లక్షణాలను గమనించినట్లయితే, దెబ్బతిన్న పండ్లను, ఎండిన పుల్లలను సేకరించి నాశనం చేయాలి. అనంతరం ల్యాంబ్డా సైహలోథ్రిన్ @ 0.5–1.0 మి.లీ./లీటరు + (కార్బెండజిమ్ + మాంకోజెబ్) @ 2 గ్రా./లీటరు చొప్పున కలిపి పిచికారీ చేయాలి.
    - జామ తోటలో పండు ఈగను పర్యవేక్షించడానికి, ఎకరాకు 8–10 చొప్పున మిథైల్ యూజినాల్ లింగాకర్షక బుట్టలను ఏర్పాటు చేయాలి.

- నిమ్మ మరియు బత్తాయి - తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, వర్షాలు తగ్గిన తర్వాత నిమ్మ మరియు బత్తాయి తోటల్లో ఆకుముడత (Leaf Miner) నివారణకు ముందస్తు చర్యగా ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ. మందును ఒక లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.
- చలి తీవ్రత ఉన్నచో, పండ్ల తోటలలో వేరు చుట్టూ గడ్డిని లేదా ఏదైనా సేంద్రీయ పదార్థం కప్పి వేరు వ్యవస్థను సంరక్షించాలి

తోట పంటలు, సుగంధ ద్రవ్య మరియు ఔషధ మొక్కలు

- పసుపు మరియు అల్లం
  - నేలలోని తేమను బట్టి నీటిపారుదలను సర్దుబాటు చేయండి. బరువైన నేలలకు 2–3 సార్లు, తేలికపాటి నేలలకు 3–5 సార్లు నీటిని అందించవచ్చు.

- ఆయిల్ పామ్
  - రాష్ట్రంలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, వర్షం పడే రోజుల్లో నీటి పారుదలను నిలిపివేసి, నమోదైన వర్షపాతం మరియు నేల తేమను బట్టి మాత్రమే నీరు అందించాలి. ఆయిల్ పామ్ తోటల్లో నీరు నిల్వ ఉండకుండా సరైన కాలువలను ఏర్పాటు చేయాలి.
  - ప్రస్తుతం నెలకొని ఉన్న ఎల్‌నినో పరిస్థితుల్లో, ప్రతి ఎకరానికి నెలకు 5 కిలోల యూరియా, 3 కిలోల DAP మరియు 10 కిలోల MOP ఎరువులను ఫర్టిగేషన్ ద్వారా అందించాలి.

పూలు

- రజనీగంధ
  - మొగ్గ ఈగ
    - మొగ్గలు ఏర్పడే దశ నుండి ప్రారంభించి, 10 రోజుల వ్యవధిలో థియామెథోక్సామ్ 12.6% + లాంబ్డా-సైహలోథ్రిన్ 9.5% ZC మిశ్రమ మందును లీటరు నీటికి 0.5 మి.లీ. చొప్పున కలిపి మూడుసార్లు పిచికారీ చేయాలి.
    - ఈగ సోకిన మొగ్గలను క్రమం తప్పకుండా ఏరివేసి నాశనం చేయాలి.
  - పిండి నల్లి
    - స్పైరోటెట్రామాట్ + ఇమిడాక్లోప్రిడ్ మిశ్రమ మందును లీటరు నీటికి 1 మి.లీ. చొప్పున కలిపి, 10 రోజుల వ్యవధిలో మూడుసార్లు పిచికారీ చేయాలి.
    - ఎకరాకు 40 చొప్పున పసుపు రంగు జిగట అట్టలను ఏర్పాటు చేయాలి.
- **గులాబీ -** తామర పురుగుల వంటి రసం పీల్చే పురుగుల నివారణకు ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ./లీ. మరియు ఫిప్రోనిల్ 2 మి.లీ./లీ. చొప్పున మార్చి మార్చి పిచికారీ చేయాలి.